ISSN : 2277 - 7881 : Peer Reviewed & Refereed International Journal
IJMER, Volume 9, Issue 6 (7), June - 2020
Impact Factor : 6.514, IC Value : 5.16, ISI Value : 2.286

# International Journal of Multidisciplinary Educational Research

(Social Sciences, Humanities, Commerce & Management, Engineering & Technology, Medicine, Sciences, Art & Development Studies, Law)

## International Telugu Webinar

**Dr. S Divija Devi**
**Convenor**

**Organized by**

DODLA KOUSALYAMMA GOVERNMENT COLLEGE FOR WOMEN
Nellore, Andhra Pradesh 524003
Autonomous College, College with Potential For Excellence



*Editor-in-Chief*

**Prof. Dr. Victor Babu Koppula**
M.A.,M.A., M.Phil.,PDF.,D.Litt

Scanned with CamScanner

# CONTENTS

Volume 9 Issue 6(7) June 2020


| S.No | | Pg.No |
|---|---|---|
| 1. | కుటుంబ వ్యవస్థ - భారతీయ సంస్కృతి<br>డాక్టర్ బేతాళ విజయ కృష్ణారెడ్డి (ఎర్నేని) | 1 |
| 2. | తెలుగు సాహిత్యంలో భారతీయ సంస్కృతి అంశాలు<br>ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి. | 7 |
| 3. | భారతీయ సంస్కృతి - తెలుగుసాహిత్యం<br>ఆచార్య కె. దామోదరనాయుడు | 18 |
| 4. | సాహిత్యవిమర్శ - భారతీయత<br>డా. సిహెచ్. లక్ష్మణ చక్రవర్తి | 23 |
| 5. | 'ఆధ్యాత్మిక సంస్కృతి - ఆదిలం'<br>డా॥ వి.త్రివేణి | 28 |
| 6. | సాహిత్యం (కవిత్వం-వైవిధ్యం) - మానవీయ విలువలు<br>డా॥ బోడ జగన్నాథ్ | 37 |
| 7. | తెలుగు సాహిత్యం - భారతీయ సంస్కృతి<br>డా.కె. కరుణశ్రీ | 40 |
| 8. | రాయలసీమ కరువుసంస్కృతి<br>(ములకల పున్నమి - వేంపల్లిగంగాధర్)<br>గోపవరం పద్మప్రియ | 44 |
| 9. | సుక్కు ఉత్సవం<br>మల్లెంబాక వెంకటరావు | 51 |
| 10. | 'మహాభారతంలో చతుర్విధ పురుషార్థాలు'<br>డా. గోదావరి వెంకట మురళి మోహన్ | 53 |
| 11. | తెలుగు కవయిత్రుల కవిత్వం<br>ఆనాటి స్త్రీల సామాజిక స్థితిగతుల చిత్రణ<br>Dr.N.Suryakanthi | 60 |
| 12. | శతక సాహిత్యంలో ధార్మికాంశాలు<br>డాక్టర్ తండు కృష్ణయ్య | 65 |
| 13. | చేనేత వృత్తి పురాణం - పద్మశాలి పురాణం<br>రావిరాల లక్ష్మీకాంతం | 74 |


Scanned with CamScanner

| | | | |
|---|---|---|---|
| 31. | కూనలమ్మ పదాలు - సామాజికాంశాలు | డా॥ పి. జయచంద్రుడు, | 162 |
| 32. | "గిరిజన సంస్కృతికి ప్రతీకలు పండుగలు" | కె.సంగీత, | 168 |
| 33. | భారతీయ కుటుంబ వ్యవస్థ-గొప్పదనం | శ్రీమతి డా.ఎస్.శారద | 171 |
| 34. | స్త్రీవాద సాహిత్యం - పరిణామం | డా . కె . గిరిజ | 176 |
| 35. | భగవద్గీతలో మానవ జీవితాదర్శములు, విలువలు | కె. మాధవి | 181 |
| 36. | "భారతీయ సంస్కృతికి దర్పణం-నిగమశర్మ అక్క వైశిష్ట్యం" | డా॥ ఏ. నాగజ్యోతి, | 185 |
| 37. | కుటుంబ వ్యవస్థ | డా॥ కొయ్యా శ్రీనివాసులు | 190 |
| 38. | 19 వ శతాబ్ది ప్రారంభంలోని తెలంగాణ చారిత్రక సాంస్కృతిక నేపథ్యం | ఏ.వెంకటప్రసాదు | 193 |
| 39. | ఆంధ్రమహాభారతం – సామాజిక విలువలు | Dr. V.K.T. MAHALAKSHMI, | 195 |
| 40. | రాయలసీమ వృత్తి కథల్లో సంస్కృతి సంప్రదాయాలు | కందుకూరు శ్రీధర్ | 199 |
| 41. | ప్రాచీన శాస్త్ర పునరావలోకనం - శిలాయజ్ఞం నవల | డా॥ జంపాల అరుణ | 205 |
| 42. | సినిమా సాహిత్య కళారూపం - యక్షగానం | కైలా హేమ బాంధవి, | 211 |
| 43. | కర్నూలు జిల్లా - గ్రామీణ గేయాలు | డా. మల్లెపోగు.వెంకటలక్ష్మమ్మ | 214 |
| 44. | చింతామణి నాటకం - పాత్ర చిత్రణ | తోట రామకృష్ణ | 219 |
| 45. | రాయల యుగములో వేషధారణ | రౌతు లక్ష్మీనారాయణమూర్తి | 222 |
| 46. | కందుకూరి వారి అభిజ్ఞాన శాకుంతలం - భారతీయ సంస్కృతి | డా: వి. అనసూయా ప్రసన్న లక్ష్మి, | 227 |
| 47. | దేవాలయము - సంగీతము | డా॥ జి.సుహాసిని | 239 |
| 48. | వేదాలల్లో మన భారతీయ సంస్కృతి | -చక్రహరి రమణ | 243 |


Scanned with CamScanner

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :6.514(2020); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed:VOLUME:9, ISSUE:6(7), JUNE :2020

# ప్రాచీన శాస్త్ర పునరావలోకనం – శిలాయజ్ఞం నవల

డా॥ ఇంపాల అనూరాధ
ఎం.ఏ, ఎం.ఫిల్, పి.హెచ్.డి
ప్రిన్సిపాల్, ఎఫ్.ఏ.సి., ప్రభుత్వ డిగ్రీ కళాశాల,
గార్ల, మహబూబాబాద్ జిల్లా.

**Abstract:** భారతీయ సంస్కృతిని విశ్వవ్యాప్తం చేయటంలో ప్రముఖ పాత్ర శిల్పానిదే. భారతీయ శిల్పం శతాబ్దాల క్రితమే ప్రపంచాన్ని ఆకర్షించింది. భారతీయ శిల్పాన్నీ, దేవాలయ వాస్తునీ విడివిడిగా చూడలేము. ఇలాంటి ఉత్కృష్ట శిల్ప విశిష్టత గురించి తెలుగు కల్పనా సాహిత్యంలో వెలువడిన ఒకే ఒక నవల శిలాయజ్ఞం.

శాస్త్రీయ విషయాల్ని నేర్పుగా కథనంలో వాడి, నేరుగా విషయ జ్ఞానాన్ని అందించిన రచనయిది. పాతికేళ్ళ క్రితం వెలువడి సంచలనం రేకెత్తించిన ఈ నవలను, దానిలోని శిల్పశాస్త్ర పరిజ్ఞానాన్ని నేటి తరానికి అందించాలనే ఆలోచనే ఈ పరిశీలనా వ్యాసం లక్ష్యం. కథాసంవిధానం జోలికి వెళ్ళకుండా శిల్పశాస్త్రచర్చ, నవలలో దాని పరిధి, విషయ విజ్ఞాన పరంగా రచయిత సృష్టించిన అంశాలు మొదలైన వాటిని స్థూలంగా వివరించటం ఈ వ్యాస పరిధి.

**ఉపోద్ఘాతం:** సమాజ హితం కోరేది సాహిత్యం. మానవ సమాజం ప్రశాంతంగా మనగలిగేందుకు అనేకానేక ఉపాయాల్ని మన పూర్వులు ఆలోచించి ఉంటారు. మానవీయ విలువలు, పాపభీతి, భక్తి మార్గం, ధర్మ జీవనం వంటి సదాచారాల ద్వారా మనిషిలోని వికృత పోకడలని అణిచివేయగలం అని గ్రహించి, వాటిని అంతర్లీనంగా జీవితంలో అంతర్భాగంగా వుండేలా భారతీయ సంస్కృతిని మలిచారు.

మానవ వ్యక్తిత్వ వికాసంలో కళల ప్రాముఖ్యం అత్యధికంగా వుంటుంది. కళాత్మక హృదయం గల వ్యక్తి సున్నితుడై వుండి, ఎప్పటికీ ప్రమాదకారిగా మారడు. కళాకారుడే గాక, కళలని ఆస్వాదించే కళాహృదయుడు కూడా మానవీయ కోణంలో ఆలోచించ గలుగుతాడు. అతని లోని ఆర్ద్రత వల్ల ఈ లక్షణం అలవడుతుంది. ఈ రహస్యాన్ని గుర్తెరిగిన మన పూర్వులు బృహత్తర శిల్పకళా నిర్మాణాలను చేపట్టారు. మనిషిలోని క్రౌర్యాన్ని కట్టడి చేయాలంటే భక్తి మార్గం మేలు అని తలచి, కళలనీ దైవ చింతననీ కలగలిపి అద్భుత దేవాలయ నిర్మాణాలు జరిపారు.

అఖండ భారతదేశంలోని దేవాలయ శిల్పం, ప్రపంచంలోని మరే ఇతర జాతులకీ సాధ్యం కాలేదు. అత్యద్భుత, రహస్యమయ శిల్ప శాస్త్రం ఈ దేశ శిల్పులకే సొంతం. దేవతామూర్తులు, పురాణ గాథలు, ప్రకృతి రమణీయత, శృంగారాది నవరసాలు, అనేక శాస్త్రీయ విషయ బోధన... ఇలా అనేకాంశాల్ని భారతీయ శిల్పులు అలవోకగా శిల్ప శోభితం చేశారు. ప్రాచీన భారతదేశంలో దేవాలయం ఒక విజ్ఞాన కళాక్షేత్రం. మానవ బహుముఖ వికాసానికి కేంద్రం. ఆ కేంద్రానికి పునాది శిల్ప నిర్మాణం.

భారతీయ ధర్మాన్నీ, నాగరికతనీ, లోకానికి చాటిచెప్పి, గొప్ప ప్రచారం నిర్వహించింది కూడా భారతీయ శిల్పమే. ఇటువంటి శిల్ప ప్రాభవాన్ని చాటేకథలు కొన్ని మనం విన్నాం. భారతీయ శిల్ప శాస్త్రరహస్యాల్ని, అజ్ఞాతంగా మిగిలిపోయిన శిల్పులే ఇవి వృత్తంగా మలిచిన దాఖలాలు మనకు లేవు. ఆ లోటుని తీర్చిన నవల శిలాయజ్ఞం.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :6.514(2020); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed:VOLUME:9, ISSUE:6(7), JUNE :2020

డా॥ కలువగుంట రామమూర్తి గారి అద్భుత రచన యిది. 1995 లో తిరుమల తిరుపతి దేవస్థానాలు, ధార్మిక గ్రంథ ప్రచురణలో భాగంగా వారి ఆర్థిక సహాయంతో దీపం పబ్లికేషన్స్ - తిరుపతి వారు ప్రచురించారు. 18 అధ్యాయాల ఈ నవల ఆధునిక కాలంలో వచ్చిన ప్రబంధం అనాలి. సంక్లిష్టమైన విషయాల్ని, విలువైన సమాచారంతో సవివరంగా చెప్పిన తీరు అమోఘం. ప్రబంధ లక్షణాలన్నీ ఉన్న ఈ కావ్యంలో ప్రతి వాక్యం రసరమ్యం. పండితుల్ని ఆనంద పారవశ్యంలో ముంచే అమృతసోన వంటి భాషాప్రవాహం ఈ నవల ప్రత్యేకత.

**పరిశీలనా విశిష్టత:**

డా॥ కలువగుంట రామమూర్తి గారి కలం నుండి వెలువడిన రెండో రచన యిది. మొదటి నవల 'అగ్ని గర్భ' కి పోటీగొంపే ఈ శిలాయజ్ఞం నవల అయినా దేనికదే ప్రత్యేక ప్రతిపత్తి గల నవలలు. రెండు రచనలలోనూ రచయిత, భారతీయ సంస్కృతిని ముఖ్యంగా ప్రాచీన భారతీయ కళా సాంప్రదాయాల్ని విశ్లేషించి, సవివరంగా అందించేందుకు శ్రమించారు. విషయ సేకరణ, విశ్లేషణ, కథాన్వయంలో అపూర్వమైన పరిణితి ప్రదర్శించారు.

శిలాయజ్ఞం ప్రధానంగా శిల్పశాస్త్ర దృష్టితో సాగిన ఒక శిల్పి ప్రేమగాథ 'శిల్పం' తీరు తెన్నులు, దేవాలయ శిల్పం యొక్క పూర్వాపరాలు, మొదలైన విషయాలతో శిల్పశాస్త్రానికి చెందిన అనేక నిగూఢ విషయాల్ని వివరించారు. అంతేకాక మంత్రశాస్త్రం, ఆయుర్వేదం, శృంగారం.... వంటి ప్రాచీన భారతీయ శాస్త్ర రహస్యాలు అనేకం నవలలో పలుమార్లు చర్చకు వచ్చి ఎంతో విషయ విజ్ఞానాన్ని పాఠకులకు అందిస్తాయి.

శిలాయజ్ఞ నవలని పరిశీలించే విషయంలో రచనలోని అలంకారికత, విషయ విజ్ఞానం, భాషా ప్రయోగ ప్రత్యేకతలు, ప్రాచీన సంస్కృతి... మొదలైన అనేక విషయాలు మన దృష్టిని ఆకర్షిస్తాయి. ప్రస్తుత వ్యాసంలో శిలాయజ్ఞం నవలలోని ప్రాచీన భారతీయ కళలు, ప్రత్యేకించి శిల్పకళ గురించిన వివరణల్ని మాత్రమే విశ్లేషించటం జరిగింది. వివిధ విషయ పరిశోధనకి ఈ నవల ఒక సముద్రమే. ఈ సముద్రాన్ని అమృతమయంగా అందించిన రచయిత నిజంగా ధన్యజీవి.

ఒక నిగూఢమైన కష్టసాధ్యమైన శాస్త్రీయ విషయాన్ని వివరించే క్రమంలో పఠన సౌలభ్యం చెడకుండా, కథా గమనం కుంటుపడకుండా చెప్పగలగడం కత్తిమీద సాము చెయ్యటమే. ఈ కార్యాన్ని రచయిత చాలా సమర్థవంతంగా ఈ నవలలో సాధించారు. ప్రాచీన భారతీయ సంస్కృతిలో భాగమైన శిల్పశాస్త్రాన్ని సహేతుకంగా ఆధునిక సాహిత్యంలో నవలా రూపంలో మలిచి మనకు అందించినందుకు రచయితకు ఈ తరం ఋణపడి ఉండాలి. ఈ నవలలోని శాస్త్రీయ విషయాల్ని, శిల్పశాస్త్ర రహస్యాల్ని పరిశీలించి, పరామర్శించటమే ఈ చిన్ని వ్యాసం యొక్క స్థూల లక్ష్యం.

**శిలాయజ్ఞం - శాస్త్రవిషయ సందర్భం**

శిలాయజ్ఞం నవలలో ఒక చోట నాయికా నాయకులైన ప్రవాళ, సౌరాఖ్యుడు తోటలో కలిసి శృంగార విషయ చర్చ చేస్తుండగా నాయిక - "మోక్షానికి శాస్త్రం అక్కర్లేదా...?" అంటుంది. దానికి నాయకుడు - "అర్థధర్మం బోధించేధంతా అదే అయినా ధర్మార్థ కామాల్ని ధర్మబద్ధంగా అనుసరిస్తే వేరే గమ్యమే మోక్షం" అని బదులిస్తారు. ఈ వాక్యంలో రచయితకు ఈ రచనపట్ల వున్న లక్ష్య దృష్టి ఏమిటో అర్థమవుతుంది.

2





Scanned with CamScanner

చతుర్విధ పురుషార్థాలలో మొదటి మూడింటినీ శాస్త్రీయ దృష్టిలో అధ్యయనం చేసి, ధర్మ బద్ధంగా ఆచరించటం వల్ల కలిగేది చివరి పురుషార్థం అని రచయిత భావం. అదే విషయాన్ని తన రచనల్లో బలంగా నిరూపించారు కూడా. ప్రతి సామాజిక అంశాన్నీ ప్రాచీన సంస్కృతి ఎంతో శాస్త్రీయంగా చూసిందో ఈ నవలలో అడుగడుగునా కనిపిస్తుంది.

రచయిత, నవలలో సౌరాఖ్యునితో ఇలా అనిపిస్తారు.

"దేవుడు రాయి కాదు. రాయిలో కూడా దేవుడున్నాడనీ, కళాత్మక శిలలో మరీ ఈ అంశ అధికంగా వుంటుందనేది నా విశ్వాసం. నేను శిలలోనే దేవుణ్ణి చూసేవాణ్ణి - మనిషిలో లేదని ఎలా అనుకుంటాను.

అద్వైతాన్ని ఎంత అందంగా వివరించారో చూడండి. శాస్త్రీయ విషయాల్ని అతి తేలిగ్గా వివరించటంలో ఈ రచయిత దిట్ట. నవలలో విగ్రహ ప్రమాణాలు ఎంతెంత వుండాలో సులభంగా చెప్పారు. దీనికి ప్రమాణంగా 'ఆత్రేయ తిలకం' అనే శిల్ప శాస్త్ర గ్రంథాన్ని ఉటంకించారు. 12 అంగుళాల ప్రమాణం ఒక తాళం అంటారు. పురుష దేవతా మూర్తులు దశతాళ ప్రమాణంలో వుండాలి. స్త్రీ దేవతామూర్తులు నవతాళ ప్రమాణం. మనుష్య విగ్రహాలలో పురుషులకి అష్టతాళ ప్రమాణం, స్త్రీలకి సప్తతాళ ప్రమాణం, బాల విగ్రహాలకి పష్టతాళ ప్రమాణంగా వివరించారు.

శివునికి చెందిన నృత్త మూర్తులలో 18 రకాల భేదాల వివరణతో పాటు, బాహువుల సంఖ్య వివరించారు. లింగోద్భవ మూర్తి రూపం, పాశుపత మూర్తి, కంకాళమూర్తి రూపాలు, వివిధ అవయవాల కొలతలు, భంగిమలు, వస్త్రాలు, ప్రక్క దేవతా మూర్తుల స్థానాలు కొలతలు కూడా విపులంగా వర్ణించడం ఈ నవలలో చూడగలం. శిల్పశాస్త్రంలో గ్రామనిర్మాణ క్రమాన్ని, లక్షణాల్ని వివరించే గ్రంథ వివరణ కూడా ఈ నవలలో వుంది. మానసారం అనే వాస్తు శాస్త్ర గ్రంథం ప్రకారం - గ్రామ నిర్మాణ లక్షణాలు ఎనిమిది విధానాలు. అవి: దండకం, సర్వతోభద్రం, నంద్యావర్తనం, పద్మకరం, స్వస్తికం, ప్రస్తరం, కార్ముకం, చతుర్ముఖం. విశ్వకర్మ గ్రామ రకాల్ని 12 రకాలుగా విభజించడమేగాక, పట్టణాలు, మహాపట్టణాల్ని విడిగా తెలిపారు. ప్రాచీన కాలంలో రథాల్ని చెక్కే శిల్పకారులు విడిగా ఉండేవారు. వారిని ముఖవులు అనేవారు. ప్రకృతి అవాంతరాలు, తిరుగుబాట్లు ఎదురైనప్పుడు ఉపయోగించే రహస్యమార్గగృహాల్ని మోహన గృహాలు అనేవారు. వీటి నిర్మాణంలో కౌటిల్యుడు బాగా ఆసక్తి కలిగి వుండి, నిర్మింపచేశాడు.

శిల్పశాస్త్రంలో రాతి రకాల వివరణ ఉంది. పురుష, స్త్రీ, నపుంసక శిలలుగా వర్గీకరించి, వాటిని ఉలితో తాడించగా విన్పించే శబ్దం, బరువలు ఆధారంగా వాటిని గుర్తించే పద్ధతులు వివరించారు. దేవాలయ మూర్తులని చెక్కేశిల్పులు, ఏయే విగ్రహాలకి ఏ జాతి శిలల్ని వినియోగించాలి అనే విషయాలు చర్చించారు.

విగ్రహ నిర్మాణానికి శిలలని సేకరించేటప్పుడు ఏయే ప్రాంత శిలల్ని వదలివేయాలి. ఏయే శీతోష్ణ పరిస్థితుల శిలల్ని విసర్జించాలి ఏ భూమిలోని శిల ఉత్తమం అనే విషయాలు కూడా వివరించారు. పురుష శిలకి పది లేదా పన్నెండు కోణాలు వుంటే స్త్రీ శిలకి ఎనిమిది కోణాలు వుంటాయి. నపుంసక శిలకు కోణాలు వుండవు. పురుష శిలతో పురుష విగ్రహాల్ని, స్త్రీ శిలతో స్త్రీ విగ్రహాల్ని చెక్కాలి. నపుంసక శిలను మండప స్తంభాలు, మండప నిర్మాణం, క్రింద పరిచే రాళ్ళగానూ వాడవచ్చు.

3

శివలింగం నరనారీ సమ్మిశ్రిత రూపం గనుక, పైగా సృష్టిలోని నపుంసక తత్వాన్ని కూడా తనలో ఇముడ్చుకున్నవాడు శివుడు గనుక, శివలింగం మూడు భాగాలుగా వుంటుంది. అది - త్రిమూర్తుల ప్రతిరూపం. పైకి తేలి కనిపించే లింగరూపం మొత్తం, పురుష శిలతో చెక్కుతారు. దీనిని నిలిపే పానవట్టం (ప్రమిదలాగా ఉండి అభిషేక జలాన్ని క్రిందికి జార్చే ఆధారం) స్త్రీ శిలతో చెక్కుతారు. ఈ మొత్తం నిలిపే క్రింది ఆధార పీఠాన్ని నపుంసక శిలతో నిర్మించి మూడింటిని కలిపి ప్రత్యేకంగా జతిస్తారు. ఈ విధంగా శివలింగం, సృష్టిలోని మూడుశక్తులకు ప్రతీకగా ఉంటుంది.

శిలలు వున్న భూమి, శిలలు వున్న దిక్కులు, శిలలపై మచ్చలు, శిలలపైని రేఖలు, గుర్తులు, మొదలైన చాలా విషయాల్ని గుర్తిస్తూ శిల్ప నిర్మాణాలకి శిలల్ని ఎన్నుకోవాలి. శిల్పశాస్త్రానికి చెందిన ఇలాంటి అనేక సూక్ష్మవిషయాల్ని కథాంతర్భాగంగా రచయిత ఈ నవలలో వివరించారు.

నవలలో నాయకుడు స్వయంగా శిల్పి. అతని ప్రతి పలుకూ, చర్యా అతని పని వైపే నిబద్ధమై వుంటాయి. అతడు నాయికను ప్రేమించినంతగా శిల్పాన్ని ఆరాధిస్తాడు. ఆమె అడుగడుగునా తన శిల్పసౌందర్యాన్ని ఆపాదించుకుంటాడు. సొరాబ్జుడు ప్రవాళతో రాళ్ళ రకాలు అవి ఏర్పడే తీరు వివరించటం చాలా ఆసక్తికరంగా సాగుతుంది.

సున్నపురాయి, పాలరాయి, ఇసుకరాయి, నాపరాయి, నల్లురాయి అని రాళ్ళు ఐదు రకాలు. అగ్ని పర్వతాల లావా చిమ్మబడి, చల్లారాక వాటి వాటి అంతరాల్ని బట్టి రకరకాల రాళ్ళు తయారవుతాయి. ఇసుక బంకమట్టి, సున్నం కలిసి కరిగా వుండి కాలక్రమేణా గట్టిపడి తయారైతే అది సున్నపురాయి. ఈ రాయి అధిక లోతులో వుండి ఉష్ణోగ్రత, ఒత్తిడి వల్ల పాలరాయిగా మారుతుంది. ఇసుక, బంకమట్టి కలయికతో ఏర్పడేది ఇసుక రాయి. ఇసుక, బంకమట్టి, గంధకం కలసి తయారయ్యేది నాపరాయి. పట్టుశిల, స్ఫటికం, ఇనుపధాతువుల కలయికతో తయారయ్యేది నల్లురాయి దీనినే రాతివార అంటారు.

సున్నంతో విగ్రహాల్ని నిర్మించు కళని 'సుధాకర్మ' అంటారు. ఈ కర్మకు రాజావర్తం, శ్యామం అనే రెండు రకాల రాళ్ళు శ్రేష్ఠమైనవి. వీటికి వివిధ వర్ణాల సంస్కారం గురించి విపులంగా వర్ణించారు. రంగురాళ్ళు నూరి, లేత కొబ్బరి నీళ్ళ కలిపి మట్టి పాత్రలో పుటం వేయటం వల్ల వివిధ రంగులు సమకూరతాయి. ఎరుపు, పసుపు సమపాళ్ళ మిశ్రితం వల్ల వకుళ వర్ణం వస్తుంది. తెలుపు, పసుపు సమభాగ మిశ్రితం వల్ల మేఘవర్ణం, తెలుపు, నలుపు సమ మిశ్రమంతో ధూమ్ర వర్ణం సాధించాలి. పసుపు ఒక భాగానికి సగభాగం ఎరుపు కలిపి కపిల వర్ణం పొందవచ్చు. ఒక భాగం ఎరుపు రెండు భాగాలు నలుపు కలిపి గుడ (బెల్లం) వర్ణం పొందగలం. ఇలా అనేక ఛాయలని సాధించటం ఎలానో ఈ నవలలో వివరించారు.

కాశ్యప శిల్ప శాస్త్రంలో వివరించిన విగ్రహ నయన నిరూపణ విషయం గురించి వివరిస్తూ... విగ్రహమూర్తి దృష్టి క్రింది వైపు, పైపైపు, ప్రక్కలకి చూస్తే ఎలాంటి ఫలితాలు వుంటాయి అనే విషయం వివరించారు.

ఇక విగ్రహ ప్రతిష్ఠకు సంబంధించి పెద్ద కార్యమే వుంటుంది. ఆలయవాస్తు శాస్త్రం, శిల్పాగమ శాస్త్రం చాలా విశేషమైనవి. వాటిని అనుసరించి పూర్తి స్థాయిలో ప్రమాణ స్థాయిలను, నిర్దేశాలను, క్రియలను అనుసరిస్తూ అత్యంత నిష్ఠతో సాగే శిల్ప నిర్మాణ ప్రక్రియ చాలా సంక్లిష్టమైనది. ఈ శిల్ప శాస్త్ర విశేషాలని పూర్తి స్థాయిలో వివరించే నవల శిలాయజ్ఞం.

4



Scanned with CamScanner

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :6.514(2020); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed:VOLUME:9, ISSUE:6(7), JUNE :2020

శిల్పి, బహుశాస్త్రకోవిదుడు, ధర్మనియతుడు అయివుండాలి. అతనికి వివిధ విషయ పరిజ్ఞానం వుండాలి. రాతిలోని ఆర్ద్రతను గుర్తించి దానిని వెన్నలా మలిచే నైపుణ్యం వుండాలి. ఇతోధికమైన సహనం వుండాలి. సూక్ష్మగ్రాహ్యత వుండాలి. ఇలాంటి శిల్పి మాత్రమే దేవవిగ్రహాన్ని రాతిలో నిర్మించి దైవత్వమివ్వగలడు అని రచయిత వివరిస్తారు.

శివలింగ నిర్మాణ రహస్యాలు, భేదాలు, వాటి ఫలితాలు కూడా సవివరంగా ప్రస్తావించారు. వర్ధమాన లింగం, స్వస్తిక లింగం, సర్వతోభద్ర లింగం, సార్వదేశిక లింగం, ధారా లింగం, ముఖ లింగం, మొదలైన అష్టవిధ లింగాల వివరణతోపాటు లింగ పీఠాల రూపాలు వాటి ప్రాధాన్యతలు వివరించారు.

మూలవిరాట్ విగ్రహాలని మూలాధారానికి అంటే పీఠానికి చేర్చి గట్టిగా అందించటానికి శిల్పశాస్త్రం పలు విధానాలు చెప్పింది. బంగారు మేకులతో లేదా వెండి, సీసపు మేకులతో బిగించటాన్ని స్వర్ణబంధం అంటారు. బంగారాన్ని కరిగించి పీఠంలో పోసి విగ్రహాన్ని ఆ ద్రవంలో కూర్చి బిగించటాన్ని ఉష్ణబంధం అంటారు. పీఠానికి, ప్రతిమ క్రింది కూర్చికి పలుచని రేకులా బంగారాన్ని కరిగించి పోసి బిగించటాన్ని శీతల బంధం అంటారు. మళ్ళీ వీటిలో ఏక, త్రి, పంచమ, అష్టబంధన అనే నాలుగు ఆధారాలు ఉన్నాయి. వీటిలో అష్ట బంధనమే శ్రేష్ఠమంటారు.

దేవ బింబానికి పీఠం సిద్ధం చేయటానికి శాస్త్రం వైష్ణవ, శైవ విగ్రహాలకి విడివిడిగా నిర్దేశాలుంచింది. పీఠంలో చతురస్రాకార పల్లం తొలిచి అందులో తొమ్మిది గుంటలు చెక్కుతారు. ఆ పల్లాన్ని నేతితో తడిపి, పూర్తిగా తుడిచి, చందనం చల్లి, శాస్త్ర ప్రకారం నవరత్నాల్ని అమర్చాలి. వాటిపై ఎడమనుండి కుడికి, ధాతు చూర్ణం, పాదరసం, సున్నపురాయి, పసుపు, నల్లపాషాణం, మణిశిల, సవ్వారం, ఎర్రమట్టి, గట్టిమైనం వుండాలి. నవధాన్యాల్ని పొయ్యాలి. వీటినే రత్నన్యాస, ధాతున్యాస, బీజన్యాసాలు అంటారు.

దీనికి ముందు దేవ ప్రతిమకు మొదట ధాన్యాధివాసం అంటే కొత్త వడ్లలో 40 రోజులు శయనింపచేయడం, జలాధివాసం అంటే గొంతు వరకూ నీటిలో వుంచి ప్రతిరోజూ నీరుమార్చుతూ 40 రోజులు వుంచటం, శయనాధివాసం అంటే పట్టు పరుపులపై పవళింపు చేయటం చేస్తారు. ఇవేకాక ఘృతాధివాసం, కపిల గోవు నేయిలో ప్రతిమని వుంచటం మొదలుగా నవనీత, హరిద్రా, ఇక్షురస, ఉసిరి, నిమ్మ ఇత్యాది అనేక అధివాసాలను (ప్రత్యేకంగా చిన్న విగ్రహాలకు) నిర్వహిస్తారు. చివరగా శయనాధివాసం నుండి స్వామిని మేలుకొలిపి అభిషేక పూజాదికాలు నిర్వహించి శాస్త్రోక్తంగా ప్రతిష్ఠ పూర్తి చేస్తారు.

అష్ట బంధన విధానంలో వాడే వివిధ వస్తువులు, బంధన పద్ధతిని కూడా వివరించారు. శిలాయజ్ఞం నవలలో శిల్పి, శిలలను ఎంపిక చేయడం నుండి, మూలవిరాట్టును ప్రతిష్ఠించటం వరకు శిల్ప, ఆగమ, వాస్తు శాస్త్రాల సమన్వయంతో పూర్తి సమాచారాన్ని ఆసక్తికరంగా వివరించారు. ఈ శాస్త్ర విషయాలేవి కథా గమనానికి అడ్డురాకపోవడం విశేషం.

**ఇతర శాస్త్ర చర్చలు:**

నవలలో వివిధ సందర్భాలలో సంభాషణాత్మక రీతిలో విశేష విషయ చర్చలున్నాయి. వీటిలో యోగ రహస్యాలు, ఆధ్యాత్మిక, తంత్ర, జపవ విధానాలతో బాటు అనేకానేక విషయస్పర్శ వుంది. నాయికా నాయకుల మధ్య కామశాస్త్ర చర్చను కూడా ఎంతో సంస్కారయుతంగా, ఆలోచనాత్మకంగా విషయ పరిజ్ఞానయుతంగా నడిపారు రచయిత, విషయ విజ్ఞానానికి, భాషా పరిజ్ఞానానికి ఈ నవల గొప్ప వరం వంటిది.

5



Scanned with CamScanner

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :6.514(2020); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed:VOLUME:9, ISSUE:6(7), JUNE :2020

**ముగింపు:**

కల్పిత కథలో విషయ విజ్ఞానం పంటి కింది రాయిలా కథాగమనానికి అడ్డు అవుతుంది. కాని యిక్కడ నాయకుడే శిల్పి. కథ మొత్తం అతనిదే. శిల్ప శాస్త్రమే కథాగమనం. అందువల్ల పాఠకులకి ఎక్కడా అసౌకర్యం లేని కథా సంవిధానం. అపూర్వమైన వాక్యసరళి ఈ నవలని అజరామరం చేస్తాయి.

రచయిత మాటల్లో చెప్పాలంటే... గమన సంస్కృతికి మనకి పట్టిన ఈ దేవాలయాలు, మన చరిత్రని ధార్మిక గౌరవాన్ని సముపార్జించి పెడుతున్న ఈ దేవాయతనాలు, మనలోని పశు సంస్కృతిని వెలికిరానీయకుండా ఆధ్యాత్మిక పురోగాములుగా మనల్ని నిరంతరం మలుస్తున్న ఈ దేవ మందిరాలు ప్రపంచదేశాలకే శిల్ప, చిత్ర కళలతో పాటు ఆధ్యాత్మిక భిక్ష పెడుతున్న మన ఆగమాలకూ, ఆగమ శాస్త్రాలకూ ఆయువుపట్టు అయిన ఈ దేవాయతనాలు, ఏ దేవ గృహాల్ని భారతభూమి నుండి తొలగించి వేసి చూస్తే దేవమంతా ఒక యాంత్రికపు బంజరు భూమిలా కనిపిస్తుందో ఈ దివ్యశిల్ప క్షేత్రాలు, భువికి దివికి సంధానకారులుగా నిలిచిన ఈ మహోన్నత గోపుర మూపురాల్ని దాల్చిన ఈ గుడి బసవన్నలు - ఏ మహాశిల్పాచార్యుల మేధో జనితాలో ఏ శిల్ప కార్మికుల స్వేదపునీతాలో, ఏ స్థాపనాచార్యుల స్పర్శాదర్శన మహిమాన్వితాలో ఆ శిలాకళాకారుల్ని విస్మరించిన సాహిత్యం కానీ నిర్లక్ష్యం చేసిన మహానుభావులు గానీ ధర్మబద్ధంగా వున్నట్లేనా? ధర్మాన్ని విస్మరించిన వారు దైవానికి ప్రీతిపాత్రులౌతారా?

విషయ విజ్ఞాన చర్చలతో ఫలవంతమైన ఈ నవలా ఉద్యానవనంలో విహరించటం ఒక గొప్ప అనుభూతి. భారతీయ ధర్మాన్నీ సంస్కృతినీ సంపూర్ణంగా అవగతం చేసుకోవాలంటే ఇలాంటి సాహిత్యం నేడు చాలా అవసరం.

**ఉపయుక్తం:**

శిలాయజ్ఞం (నవల)

రచయిత : డా॥ కలువగుంట రామమూర్తి

ప్రచురణ : దీపం పబ్లికేషన్స్, తిరుపతి, 1995

పేజీలు : 564

Scanned with CamScanner

# భావవీణ

ప్రత్యేక సంచిక

Journal of Literary, Culture & Language Studies

Vol. 17 - Issue. 7 - Spl. Edition - July 2020 - ISSN No. : 2456-4702


## "ఆధునిక తెలుగు సాహిత్యం - సామాజిక జీవన చిత్రణ"




## అంతర్జాల జాతీయ సదస్సు

జులై 3 - 4, 2020.

నిర్వహణ :

తెలుగు విభాగం


పెదనందిపాడు ఆర్ట్స్ & సైన్స్ కాలేజి

పెదనందిపాడు, గుంటూరు - 522 235, ఆంధ్రప్రదేశ్.



Scanned with CamScanner

భావవీణ ప్రత్యేక సంచిక - జూలై 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
BHAVAVEENA SPECIAL EDITION
UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. "నేను" యౌగిక కావ్యం : సామాజిక జీవన చిత్రణ | - ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు | 9 |
| 2. అప్పల్నాయుని కథల్లో రైతు జీవితం | - ఆచార్య కె. శ్రీదేవి & చంద్రబాబు | 14 |
| 3. మధ్యతరగతి స్త్రీల జీవితం - సోమంచి శ్రీదేవి | - డా॥. పంతంగి వెంకటేశ్వర్లు | 19 |
| 4. సామాజిక జీవన చిత్రణకు ప్రతిబింబం ఆధునిక కవిత్వం | - డా॥. పి. విజయకుమార్ | 23 |
| 5. డా॥. వి. చంద్రశేఖర్ రావు కథలు - సామాజిక చిత్రణ | - డా॥. కడియాల వెంకటరమణ | 26 |
| 6. రచయిత్రుల క్రొత్త కథలు - సామాజిక జీవన చిత్రణ | - మాధవి బొల్లు | 31 |
| 7. అధునిక తెలుగు సాహిత్యం | - డా॥. ఇ. మురళీధర్ | 35 |
| 8. ఆచార్య ఇనాక్ గారి కథలలో దళిత సామాజిక జీవన చిత్రణ | - డా॥. కాగిత సుబ్బారావు | 37 |
| 9. రాయలసీమ కథకుల్లో సామాజిక జీవన చిత్రణ | - డా॥. రాచపాళెం పురంధీశ్వరి | 42 |
| 10. వలస కార్మికులు - సామాజిక జీవన చిత్రణ | - డా॥. ఎస్. విజయభాస్కర్ | 46 |
| 11. ప్రజాకవి వేమన కవిత్వం - సామాజికతత్వం | - డా॥. వి. శివనాగార్జునరెడ్డి | 51 |
| 12. మా గోఖలే కథలు - సమాజ చిత్రణ | - శ్రీమతి వసుపులేటి నాగమల్లిక | 55 |
| 13. గిరిజనుల జీవన వైవిధ్యం - సంస్కృతి సంప్రదాయాలు | - పులి చెంచయ్య | 58 |
| 14. మలుపు తిప్పిన - మలుపు తిరిగిన రథచక్రాలు | - శ్రీపతి మారుతి | 62 |
| 15. ప్రబంధ సాహిత్యం - సామాజికత్వం | - ఉన్నవ గణేష్ | 65 |
| 16. తెలంగాణ బహుజన సాహిత్యంలో అస్తిత్వవాదం | - నరేష్ భూక్య (నారి) | 68 |
| 17. రాయలసీమ కరువు - సాహిత్య ప్రస్థానం | - డా॥. జి. రవికుమార్ | 73 |
| 18. తెలుగు సాహిత్యం - సామాజిక దృక్పథం | - డా॥. నూనె అంకమ్మరావు | 78 |
| 19. ఆధునిక తెలుగు కథ - ప్రత్యేకత | - డా॥. వి.శాంతిలక్ష్మి | 82 |
| 20. చారిత్రక వచన మహాకావ్యము 'బోయకొట్టములు పండ్రెండు' | - తంగి ఓగేశ్వరరావు | 86 |
| 21. ఆచార్య నరసింహారెడ్డి కవితల్లో సమసమాజ చిత్రణ | - డా॥. బ్రహ్మానందరెడ్డి | 97 |
| 22. తెలుగు కవిత్వంలో తృతీయ స్వరం | - జోశ్యుల దీక్ష | 100 |
| 23. జయప్రభ కవిత్వంలో సామాజిక విశ్లేషణ | - డా॥. కె. ఈశ్వరమ్మ | 103 |
| 24. ఆధునిక వ్యక్తిత్వం దిశగా చేసిన ప్రయాణం - నీల | - డా॥. డి. శ్రీనివాసులు | 106 |
| 25. 'గబ్బిలం' - సామాజిక జీవన చిత్రణ | -డా॥. గుంటుపల్లి గౌరి | 110 |
| 26. ప్రశ్నించేదిశగా భారతీయ స్త్రీ... | -డా॥. జాడ సీతాపతి రావు | 113 |
| 27. మాడభూషి కవిత్వం - సామాజిక ప్రయోజనం | - కె.లక్ష్మణ | 118 |
| 28. ఆధునిక తెలుగు కథ (2001-2010)-సామాజిక జీవన చిత్రణ | -డా॥. శేఖర్ కోలా | 126 |




Scanned with CamScanner

| | | |
|---|---|---|
| 29. కన్నెగంటి అనసూయ 'కొత్తగా రెక్కలొచ్చెనా!' నవల | - డా॥. యం. ప్రసాద్ | 130 |
| 30. 'చిత్తూరు కథ' సంకలనం-చిత్తూరు ప్రజల ఆచారవ్యవహారాలు | - డా॥ ఏ. జయచంద్రుడు | 133 |
| 31. మినీ కవిత్వం - హైకూ - నానీలు - సామాజిక దర్శనం | - డా॥. పిప్పూరి వేంకటేశ్వర్లు | 138 |
| 32. తెలంగాణ నవలల్లో సామజిక జీవన చిత్రణ | - గుండు రవి | 143 |
| 33. జగన్నాథ కథ చక్రాల్ - సమాజ నిర్మాణ కథలు | - పోల బాల గణేష్ | 146 |
| 34. శతకములు - వ్యక్తిత్వ వికాసం | - సామల కిరణ్ | 150 |
| 35. వీరేశలింగం - జీవన ప్రస్థానం | - సూరేపల్లి పద్మావతి | 156 |
| 36. రావిశాస్త్రి గారి రత్తాలు-రాంబాబు నవలలో కనిపించే స్త్రీల జీవనము | - ఏ. వెంకటప్రసాదు | 160 |
| 37. వీరేశలింగం గారి నాటకాలు - సామాజికత | - ఆవుల గిరిబాబు | 163 |
| 38. అనుమాండ్ల భూమయ్య పద్య రచనలు | - బి. మహేష్ | 167 |
| 39. మల్లవరపు ' జీవనది' - సామాజిక జీవన చిత్రణ | - దిట్టకవి తిరుమల శ్రీనివాస్ | 170 |
| 40. 'జలగల వార్డు' కథ - అంతర్ బహిర్ సమాజం | - డా॥. ఎ. రవీంద్రబాబు | 173 |
| 41. 2012 దినపత్రికల్లోని కథలు - సామాజికత | - డా॥. బి. సురేష్‌బాబు | 178 |
| 42. పల్లంపాటి కథలలో సామాజిక జీవన చిత్రణ | - డా॥. బోడిరెడ్డి మహేంద్రరెడ్డి | 181 |
| 43. తెలుగు సాహిత్యంపై స్త్రీవాద సాహిత్య ప్రభావం | - డా॥. ఇ.వాసు | 184 |
| 44. బోయిభీమన్న - 'గడ్డిపిల్ల' - దళిత సామాజిక స్పృహ | - డా॥. జి. శైలమ్మ | 188 |
| 45. లలితానంద్ కవిత - రైతు ప్రతీకలు | - డా॥. జంపాల అనూరాధ | 193 |
| 46. ఆదార్య ఎస్వీది చంద్రశేఖర్ వచన కవితలు - సామాజిక దృక్పథం | - డా॥. యం. మాదన్న | 198 |
| 47. కాసుల ప్రతాపరెడ్డి కథలు - సామాజిక జీవన చిత్రణ | - మద్దిరాల సత్యనారాయణరెడ్డి | 201 |
| 48. రాసాని కథలు - గిరిజన, సంచార తెగల జీవిత చిత్రణ | - డా॥. పోచంరెడ్డి రాజేశ్వరి | 204 |
| 49. తెన్నేటి వారి 'మనచేతుల్లోనే' నాటిక -సామాజిక స్పృహ | - డా॥. పులపర్తి శ్రీనివాసరావు | 208 |
| 50. రావిశాస్త్రి - అల్పజీవి : సామాజిక స్థితిగతులు | - డా॥. సి. ముత్యాలప్ప | 214 |
| 51. ఆధునిక తెలుగు కథలు - సామాజిక జీవన చిత్రణ | - శ్రీమంతుల దామోదర్ | 217 |
| 52. డా॥. ముదిగంటి సుజాతారెడ్డి కథలు - సామాజికత | - డా॥. తండు కృష్ణయ్య | 220 |
| 53. జాషువా రచనల్లో సామాజిక జీవనచిత్రణ | - డా॥. వై.వి.సిహెచ్. లీలా పద్మజ | 225 |
| 54. కన్యాశుల్కం - నాటి సాంఘిక నేపథ్యం | - డా॥. గుల్లపల్లి జయపాలరావు | 228 |
| 55. ముదిగంటి సుజాతారెడ్డి నవలలు - తెలంగాణ స్త్రీల జీవనం | - పల్లెమోని జయమ్మ | 232 |
| 56. "జాషువా సాహిత్యంలో మానవీయత" | - డా॥. చౌదం ఆదినారాయణ | 235 |
| 57. గూడ అంజయ్య పాటలలో - సామాజిక జీవన చిత్రీకరణ | - పొల్కం రాములు | 238 |
| 58. భారత దళితోద్యమ వైతాళికుడు భాగ్యరెడ్డివర్మ జీవిత చరిత్ర | - అచ్చ కమలాకర్ | 240 |
| 59. తెలుగు దినపత్రికలు - ఆధునిక ధోరణులు - పరిశీలన | - యం. అనిత | 243 |


Scanned with CamScanner

భావవీణ ప్రత్యేక సంచిక - జూలై 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

BHAVAVEENA SPECIAL EDITION
UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

# లలితానంద్ కవిత - రైతు ప్రతీకలు

- డా॥ జింపాల అనూరాధ, ప్రధానాచార్యురాలు (ఎఫ్.ఏ.సి), ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గార్ల, మహబూబాబాద్ జిల్లా, తెలంగాణ.

ఆధునిక వచనకవితా రంగంలో 'లలితానంద్' పరిచయం అవసరం లేని పేరు. కవిగా, విమర్శకునిగా, బహుముఖ ప్రజ్ఞతో విభిన్నంగా రచన చేసే ఈ విశ్రాంత ఆచార్యుడు అనేక వ్యాసాలు, ఉపన్యాసాల ద్వారా ఆంధ్ర లోకానికి పరిచితులే. వృత్తి, ప్రవృత్తి వేర్వేరుగా ఉన్నా ఆ రెండింటిని సమన్వయ పరచుకుని ఉద్యోగదక్షునిగా, అధ్యాపకునిగా, కవిగా, సామాజిక విశ్లేషకునిగా, సాహితీ వక్తగా, విద్యార్థినైపుణ్య శిక్షకునిగా వీరి ప్రస్థానం విశేషమైంది. వీరి హైకూలు, వచన కవితలు, స్మృతి కవితలు అన్నింటిలో గ్రామీణ సౌందర్యం ఉంది. రైతు హృదయం ఉంది. విభిన్న ప్రతీకలతో అలరించే లలితానంద్ కవితల్లోని రైతు ప్రతీకలను పరిశీలించటం ఈ వ్యాస ఉద్దేశం. గ్రామీణ వ్యవసాయ నేపథ్యం నుంచి ఉన్నతోద్యోగిగా, అధ్యాపకునిగా ఎదిగినా కవిగా ఆయన హృదయ స్పందనలో రైతు నేపథ్యాన్ని గుర్తించటం ఇక్కడ లక్ష్యం. ఏ కవి అయినా తన మూలాల్ని వదిలి ప్రతీకల్ని ఎంచుకోవటం సాధ్యం కాని పని. ఈ విషయాన్ని ఉదాహరణాత్మకంగా తెలియచేయటం ఈ వ్యాస ప్రయోజనం.

## ఉపోద్ఘాతం :

లలితానంద్ ఆధునిక తెలుగు కవిత్వంలో చిరపరిచితులైన కవి. 90లలో తన హైకూ కవితతో ప్రఖ్యాతులనీ, సాధారణ కవి ప్రేమికుల్ని విశేషంగా ఆకర్షించారు. ఆయన హైకూల్లోని పల్లె జీవనసౌందర్యం, కర్షకనేపథ్యం పాఠకుల హృదయాల్ని రసభరితం చేసాయి. అప్పటికే ఆయన వచనకవిగా సుప్రసిద్ధులు. వందకు పైగా కవితలతో వెలువరించిన వారి కవితాసంకలనం "అలౌకికం" పండిత ప్రశంసలన విరివిగా పొందింది. స్మృతి కవితగా వెలువరించిన కవితా పొత్తం - "గుర్తుకొస్తున్నాయి" పాఠకుల హృదయాల్ని రసమయం చేస్తుంది.

వీటన్నిటిలో అసంఖ్యాక కవితలు, విభిన్న వస్తు చిత్రణలు ఉన్నాయి. అత్యధికంగా ఈ కవితల్లో కవి తన బాల్యం, యవ్వన దశల్లోని గ్రామీణ జీవన సౌరభాన్ని ప్రతీకలుగా రంగరించి కవిత్వాన్ని రసమయం చేయటం గమనిస్తాం. ప్రకృతి ప్రతీకల్ని స్వీకరించటం, ఆధునిక కవుల్లో అనేకమంది చేస్తున్నవనే. దానికి భిన్నంగా లలితానంద్ రైతు ప్రతీకల్ని అత్యంత సహజంగా, కవితాత్మకంగా ప్రయోగించటం ఇక్కడ ప్రత్యేకత.

## లక్ష్యం - ప్రయోజనం :

విలక్షణ ప్రతీకలు, అలంకారిక ప్రయోగాలు ఒక కవితని ఉన్నతీకరిస్తాయి. రసపూర్వకమైన సంతృప్త స్థాయికి పాఠకుడిని చేర్చటంలో వస్తువు, భాష మొదలైన వివిధ విషయాల ప్రాధాన్యత ఉన్నప్పటికీ అతడి హృదయాన్ని తట్టే మొదటి అంశం మాత్రం అలంకారయుత ప్రతీకలే.

ప్రతీకల ప్రయోగంలో కవి తన జీవన మూలల్లోకి ప్రవేశిస్తాడు. తాను అనుభవించిన రసమయ జీవనపు అనేక వర్ణాలు, యథాశక్తి కవితలోకి ప్రవేశించి కవిత్వాన్ని పరిపుష్టం చేస్తాయి. ఈ సత్యాన్ని ఉదాహరణ పూర్వకంగా విశ్లేషించి యువకవులకు తెలియచేయటం ఈ వ్యాసం కోసం నిర్దేశించుకున్న లక్ష్యం. యువకవులు తమ జీవన మూలాల్లోకి లోతుల్ని పతీకలుగా మలిచి, అలంకారయుతంగా ప్రయోగించటం ఎలాగో ఈ కవితల నేపథ్యంగా గ్రహించటం ఈ వ్యాసం సాధించే ప్రయోజనం.

## లలితానంద్ - రైతు ప్రతీకలు :

లలితానంద్ కవిగా సుదీర్ఘ ప్రయాణం చేసారు. ముప్పై యేళ్ళకు పైగా వందలాది కవితల్ని సృజించారు. ఎం.కాం, ఎం.బి.ఎ, ఎం.ఫిల్ పూర్తి చేసి ఉన్నతోద్యోగిగా



Scanned with CamScanner

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

బాధ్యతలు నిర్వర్తించినా, విశ్రాంత ఉద్యోగిగా విద్యార్థులకి అధ్యాపకునిగా మారినా, రాజకీయ విశ్లేషణా వ్యాఖ్యాతగా మారినా ఇప్పటికీ లలితానంద్ కవితలో ఎప్పటిలాంటి పల్లెవాసన ఉంది. అది ఇంకా తాజాగా ఉండటం గొప్ప విషయం. ఈ ప్రత్యేకతకి వారి కవితలోని రైతు హృదయం ముఖ్యకారణం. వ్యవసాయం పై మక్కువ, గ్రామీణ జీవనంపై మమకారం, పల్లె వ్యవసాయ అనుభవాలు కల గలిసి వీరి కవితను నిత్యనూతనం చేసాయి.

ప్రకృతిలో చెలిమి చేయగలగటమే కవిత్వ చేతనా మూలం. ఈ చేతన సాధిస్తే కవికి ప్రతిది ప్రకృతిమయంగా ఉంటుంది. అలా ప్రకృతిలోకి మరలి వచ్చిన వాడే లలితా నంద్ అని, కవి - "ఇస్మాయిల్" ఈ కవికి కితాబు ఇచ్చారు. సామాన్య వస్తువుల ద్వారా అసామాన్య పరిణతి సాధించటం ఈ కవి సాధించిన విజయంగా "డా॥ సంజీవదేవ్" ప్రశంసించారు. ఇంకా చే.రా. సి.వేదవతి, వాడ్రేవు చినవీర భద్రుడు, ద్వానా శాస్త్రి, కె.శివారెడ్డి, సి.నా.రె, రావూరి భర ద్వాజ, అవంత్ససోమసుందర్, ఆచార్య జి.వి. సుబ్ర హ్మణ్యం, ఆర్వీఎస్ సుందరం, వంగివి సిద్ధారెడ్డి, పాపినేని శివశంకర్, మొదలైన అసంఖ్యాక ప్రఖ్యాతులు లలితా నంద్ కవితకు అనుభూతి చెంది దీన్ని ప్రకృతి ప్రేమిక కవితగా కీర్తించారు.

## హైకూల్లో రైతు హృదయం :

అనుభూతిని రేకెత్తించిన అనుభవాన్ని పదచిత్రంగా మలచి చెప్పినదే కవిత్వం అవుతుంది. ఆ కవిత పరితలో కూడా సంవేదనారూపపు అనుభూతిని రగిల్చితే అది ఉత్తమ కవిత్వం అనబడుతుంది. ఇలాంటి ప్రయోగం హైకూ కవితలో చాలా క్లిష్టమైంది. ఎందుకంటే హైకూ చాలా కుప్తమైన కవిత. నియమిత మాత్రల్లో కవిత్వ ప్రయోజనం సాధించటం ఆషామాషీ వ్యవహారం కాదు. ఈ క్లిష్ట ప్రయోజనాన్ని లలితానంద్ అలవోకగా సాధించారు.

విపరీతంగా కాసిన గుమ్మడి పాదు కవి దృష్టిలో పడింది. ఆయనలోని కృషీవలుడికి ఇలా కనబడింది - " నేలంతా / గుండ్రటి గుడ్లు పెట్టింది / గుమ్మడి".

కొండ చుట్టూ వలయంలా తిరిగి వచ్చిన నది - సముద్ర సంగమం చేస్తే ... కవిలోని రైతు ఇలా అంటాడు - "పర్వతాల్ని / చుట్టుకు వచ్చిన మెలికల పాము / సముద్రం బుట్టలో దూరింది.

పచ్చటి చెట్టు మీది చిలుకలు కవి దృష్టిలో పడి ఇలా కవితారూపం పొందాయి - "చిలుకలు / చెట్టు చిగుర్ల్ని / కుడుతూ....."

ఆఖరికి ఎండిన చెట్టు కొమ్మపై పిట్ట కూడా కవి ఆశావహదృష్టిలో కవిత్వమైతే - "ఎండిన కొమ్మ మీద / పిట్టవాలింది / అకాల వసంతం".

నిండుగా తొణికిసలాడే చెరువును చూసాడు కవి. ఇంకేమి ఇలా కవిత ప్రవహించింది - "గట్టు కౌగిలి / చెరువు / ఉక్కిరి బిక్కిరి.

ఎండాకాలంలో పొలంలో రైతు దాహం తీర్చేది తాటేటికాయ. కవి కలంలో అమృతమైంది - "వేసవిలో అమృతం / పొలాల్లోని తాటేటికాయల్లో మకాం పెట్టింది".

ఎండాకాలపు తాపం కూడా ఇలా ప్రాణం పోసుకుంది - "దోస్తీ / ఎండిన కొలను / ఆకు లేని చెట్టు"

వరికోసి కుప్పలేసే వేళ రాత్రి కావలాలో కవికి చంద్రుడు దొరికాడు. ఇక విలక్షణ వ్యక్తీకరణ మన ముందు వుంది.

"చంద్రుడు / వరికుప్ప ముందు / కళ్ళమై వాలాడు".

కృషిలో, ఆహారంలో దైవాన్ని దర్శించటం కేవలం రైతుకే సాధ్యం.

రైతు మూలాలను కవి ఇలా అన్నారు - "వరి కుప్పలు / పూరి వెలుపల / దేవుడి గుళ్ళు".

పొలానికి ఒంటరిగా వెళుతున్న రైతు హృదయం నిద్ర లేచింది. ఆకుల సవ్వడి కూడా కవిత్వమైంది - "గల గల / ఆకులు / బాటసారిని పలుకరిస్తున్నాయి".

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

చెరువు ఒడ్డున చెట్టు కవి హృదయపుటద్దంలో ప్రతిబింబించి ఇలా కవిత అయ్యింది.- "చెట్టు / చెరువులో / శీర్షాసనం".

కొండప్రక్క నుంచి ప్రవహించే నది. రైతు కవితా హృదయంలో ఇలా మారింది. "నది/కొండతపస్సును భగ్నం చేయ్యలేక / మలుపు తిరిగింది".

రైతు, కవి అయితే జీవితాన్ని ఇలా చూస్తాడు. - "జీవితం పంట / మిగిలేది / బాల్యపు పరిగెలు".

చీకటి పడ్డాక ఇంటికి వస్తుంటే వీధి దీపాలు వెలిగాయి. రైతు కవి మదిలో అవి కవితగా మెరిసాయి.- "వీధి దీపాలు / చీకటి చెట్టుకు / తేనె తుట్టెలు".

ఎండవేళ బాట ప్రక్క నిద్రగన్నేరు చెట్టు రైతు కవికి విశ్రాంతినిచ్చింది. కవితలో చిరంజీవిగా నిల్చింది.- "నిద్రగన్నేరు / నేలకు / గొడుగు పట్టింది". అక్కడితో ఆగక- "ఎండతాగి / నీడనిస్తుంది / చెట్టు తల్లి" అని కీర్తించాడు.

రాత్రివేళ చెట్టు క్రింద మంచి వెన్నెల్ని చూసి - "వెన్నెల / చెట్టులో చిక్కింది / ఆకులు లాలిస్తున్నాయి" - అని అలంకరించాడు. అదే చెట్టు మీది పిట్టల కువకువలు ఇలా కవితగా మారింది- "చెట్టు నిద్ర / పిట్టల ఊసుల / జోలపాట"

చెట్టుమీది కొంగలు - కవి దృష్టి - "ఎండిన చెట్టు / తెల్లపూలు పూసింది / విరిశాయి"

కవికి, దారిలో గురివింద అల్లిన పొదలు కనిపిస్తే - "దారి ప్రక్క / పొదలు / ఎర్ర తలంబ్రాలు పోసు కున్నాయి".

కవికి చిగిర్చిన చెట్టు కన్పిస్తే - "చెట్టు తనువంతా / ఆకులే / అమ్మ ప్రేమలా". తెల్లటి పూలు, ఎర్రటి పండ్లు ఉన్న దొండపాదు - " క్రింద చిలక ముక్కులు / పైన కొంగరెక్కలు / దొండపాదు".

వానలో కూడా రైతు కవికి సంగీతం విన్పిస్తుంది మరి - "సంగీతం / వింగి అంతా నిండి/ మేఘంపై ముంచెత్తింది".

"బండిలాగే ఎద్దు / నేల మాటల్ని / తలాడిస్తూ వింటుంది" - అని కవి చమత్కారం. మబ్బు కమ్మి చీకటి ముసిరిన వేళ కవి దృష్టి - "చీకటి పగలు / ఆకాశదీపానికి / మబ్బుల మసి".

ఎండాకాలం తాటి ఆకులు నరికారు. ఇక తొలకరి రావాలి. కవి అలంకార దృష్టిలో తాటిచెట్టు - "క్రాపు చేయించుకున్న / తాటిచెట్టు / ఆకాశానికి పైకి చూస్తుంది".

పొలం దున్నారు - కవి కవితా సేద్యం మొదలెట్టాడు. ఇలా కవిత వచ్చింది - "సాగేటి దాళ్ళు / నేల కాగితం మీద / సింగిల్ రూళ్ళు".

రైతు ఒంగి పొలంలో కలుపు దీస్తుంటే - కవి దృష్టి - "రైతు కొంగ / నాటిన చేనంతా / కలియ దిరుగుతోంది.

కందిచెట్టులో కూడా కవికి జ్ఞానమే కనిపిస్తే - "కంది చేను / విరగ్గాసి తలవచ్చింది / జ్ఞాన శిరస్సు.

"తొలకరి / నేలపగుళ్ళకు / నీటి లేపనం" - అని అనగలడు రైతు కవి. ఇలా అడుగడుగునా తన హైకూ కవితల్లో లలితానంద్ రైతు ప్రతీకలను వాడి అలంకార యుతంగా కవిత్వ లక్ష్యాన్ని సాధించారు.

### స్మృతి కవిత - రైతు పరిమళం :

లలితానంద్ కవితా సంపుటాల్లో ఇది - ఇటీవలి కూర్పు. కీర్తి శేషులైన తల్లిదండ్రులు, మేనమామ మొదలైన వారి జ్ఞాపకాల్ని గుదిగుచ్చి హృద్యంగా కవిత్వీకరించిన ఈ గ్రంథంలో కూడా అడుగడుగునా కవిలోని పల్లె ప్రేమికుడు గోచరిస్తాడు. పల్లెపదాలు మెరుస్తున్న గోశిల్లా దొర్లుతాయి.

అమ్మని తలుచుకుంటూ కవి -

"కంటకాల కీటకాల బాటలో / ఏముల్లు గుచ్చుకున్నా ఏ పురుగులు కుట్టినా / నోట్లోంచి అమ్మే పుడుతుంది" - అని అద్వితీయ అభివ్యక్తీకరణ చేసాడు.



Scanned with CamScanner

"పొద్దున్నే చల్లకవ్వం దగ్గర / నా కాళ్ళకు రాసిన వాత్సల్య వెన్నపూస / ఇంకా నా పిక్కలకు / నీ మమతల మెరుపు నిన్నూన్నే వుంది". అని అమ్మని గుర్తు చేసుకోవటం, పాడిని మర్చిపోని రైతుకవికే సాధ్యం.

"తెల్లారకముందే / గుట్టుగా అరగించిన / ఉట్టిమీది కుండలోని గట్టి మీగడ / నా మనసు పిడతలో / పేరుకునే వుంది / నీ జ్ఞాపకంగా...." అని అమ్మని గుర్తుచేసుకోవటం రైతుకవికి కాక ఎవరికి సాధ్యం ?

దూడలకు గడ్డి పిలకలందిస్తుంటే / నా పొట్టనిండే / బుజ్జి బుజ్జి బుజ్జాయిలతో బుల్లి బుల్లి ఆటలు / వాటి మనులేత స్పర్శ నా లోపల / ఎక్కడెక్కడో ప్రవహిస్తూనే వుంది. మేనమామని తల్చుకోవటంలో కూడా కవి రైతు హృదయం ఇలా కవిత్వ ప్రవాహమైంది. "ఆరుగాలం కష్టించినా / ఏటి ఈత లంక మేతలా ఉండటం".

"గేదె పక్క దూడలా అంటుకు వచ్చి / నీతో పొలంలో గడ్డ విరవటం / గట్లు పెట్టి వక్రఘనాల్ని సక్రవర్చటం..... ఊరి వెలుపల దేవాలయాల్లాంటి కుప్పలు వేయటం.....

నాన్నని తల్చుకుంటూ కవి హృదయమిలా వర్షించింది... "కుదురులా కుదురుగా వుండని / నీ పాద చలన స్పర్శకై తహతహలాడే / వీధులన్నీ వాన కాలువలై కన్నీరు విడిచాయి".

ఇలా స్మృతి కవితలో కూడా కవిలోని రైతు హృదయం - ప్రకృతి ప్రతీకల్ని విరివిగా ప్రయోగించి కవిత్వాన్ని సుసంపన్నం చేసారు.

## వచన కవిత – అలౌకిక సృజన :

లలితానంద్ వచన కవితలు వందకు పైగా, కొన్ని కొత్త హైకూ కవితలూ చేర్చి కూర్చిన సమగ్ర సంకలన మిది. అక్షరం, ప్రకృతి, ప్రవాహం, శ్రమైకగీత, స్మృతిగీత, అనే విభాగాల క్రింద వివిధ వస్తు విలక్షణత గల కవితలు పేర్చబడ్డాయి. ఈ కవితల్లో అనేక చోట్ల కవిలోని కృషీవలుడు ప్రతీకాత్మకంగా తొంగి చూస్తాడు.

"ప్రకృతంతా స్వచ్ఛంగా / పారలు పెగుల్చు కొచ్చిన బీజంలా / చీకటి తెరలు చీల్చుకొచ్చాను"

- అక్షరాంతరంగం.

"పారే నీటిలా / ప్రవహించే కవిత / పలుకరించే పచ్చదనం" - కవితాజలం.

"గరుకు పాదాల ములుగర్ర స్పర్శకు / మాయమైన గట్లు ఎగిరిపోయిన సంకోచపు దిబ్బలు"

- రాగమాలిక.

"పంటని గంపలకెత్తి / ఆకాశ మార్గాన పరుగులెత్తించి / మార్కెట్ రాబందుల తరిమి / ఆకలి హరించే స్వేద కారులు కవులు" - రాగమాలిక.

"కాలం ఎంత త్వరగా మా కళ్ళముందే / కాళ్ళ కింద ఒంద్రు మట్టిలా కరిగిపోయిందో" - భావన

"ముంజలు తిని బుర్రల బండి పై దొర్లిన బాల్యం" - దీవెన.

"పెరిగి పెరిగి నాగలి దుంపనై / మరోమంచి నాగరికతకు తొలకరినై / ఎడారి హరితమవుతానో...

- దీవెన

"చలువ బట్టలతో / కొలువు దీరిన పంటలు / ఊరి బయట ఒంటరిగా / ఒళ్ళంతా పరిచిన వంతెన / ఊరిని కలుపుతూ / సంబంధాలు నిలుపుతూ" - ఊరు బయట.

"మధ్యాహ్న ఎండలాంటి లోకంలో / కుతకుతలాడే ఎసట్లో నీళ్ళలా వుంది మా పని / అందరికీ అన్నమై గంజిలా మిగులుతున్నాం". - నెత్తుటి గులాబీలు.

"పంచభూత సమ్మిళిత ప్రకృతి / సదా స్వేద పరిపోషకం" - స్వేదాంబరుడు.

"ఎంత తొక్కినా / పచ్చటి గరిక / పాదాల్ని ముద్దిడుతూనే ఉంది" - హైకూలు.



Scanned with CamScanner

"తల్లికోడి / పిల్లల్ని వెంటేసుకుని / దొడ్డంతా ముగ్గులు పెడుతుంది" - హైకూలు.

"కూలబడి కుములుతున్న కాడిమేడి / కారు చీకట్లో కదలని నాగలికర్రు.... వదలని అరుతో ఎలపటి దాపటి గిత్తల గుర్తు" - చిన్నబోయిన చేను.

వ్యవసాయిక ప్రతీకల్ని అలంకారికంగా వాడి కవిత్వ లక్ష్యం సాధించటంలో లలితానందది అందెవేసిన చెయ్యి. అనుభూతిని రమ్యంగా వ్యక్తీకరించటంతో బాటు పాఠకుడిని తన అనుభూతి వర్షంలో తడిపి వేయగల శక్తిగల ప్రతీకలు, పదజాలం ఈ కవి సొంతం.

## ముగింపు :

లలితానంద్ కవిత ప్రధానంగా ప్రతీకాత్మమైనది. దీన్ని ఆస్వాదించాలంటే రసహృదయంతో బాటుగా కొంత మేధోపరమైన ప్రతిభ కూడా అవసరం. అప్పుడే రసానుభూతిని పొందగలం.

రైతు కుటుంబ నేపథ్యం, గ్రామీణ బాల్యం, వ్యవసాయ అనురక్తి, అనుభవం కలగలిపి ఈ కవి కవిత్వాన్ని ప్రభావితం, ప్రభావంతం చేసాయి. కవిత్వపు ఆత్మను పరిపుష్టం చేయటంలో ఈ రైతు ప్రతీకలు ప్రధాన భూమికగా నిలిచాయి.

## ఉపయుక్తం :

1. ఆకాశదీపాలు - హైకూలు - ప్రచురణ, 1997.
2. అలౌకికం - లలితానంద్‌కవిత - ప్రచురణ, 2015.
3. గుర్తుకొస్తున్నాయి - స్మృతి కవిత - ప్రచురణ, 2018.

❖ ❖ ❖



Scanned with CamScanner